౧౪౩॥ (గీ) ఇట్టి వృత్రవధము, నేమహీపాలుండు । సావధానబు
ద్ధిఁ,దావుకొలిపి । వినును వాఁడు శత్రు,వీరుల నోరిచి । పోరయశ
ము నొందుఁ,బొందఁ గలఁడు॥ ౧౪౪ ॥ (చ) దశశతలోచనుం డవు
డు,దారుణపాపవినాశము న్మహా । తిశయసుఖప్రదంబుఁ గుగ,త్రిపు
మవహ్నిగుగూర్తి నెంచుచున్ । గృశభయుఁడై యతండు దివి,కేగ
బృహస్పతి వెంట నంటఁగన్ । దిశలు వెలుంగఁ జేయు తన, దివ్యహ
యోత్తమ మెక్కి వేడుకన్॥ ౧౪౫ ॥ (వ) అంత నొక్క నాఁడు॥

(గీ) గురుని ముందిడుకొని వెళ్లి,సురలతోడ । స్వర్గమున నుండిడి
గి వేఁట,సాకువలన । శరధనుర్ధరుఁడై యిల,హరిహయుండు। గ్రు
మ్మరుచు గిరివిపినస్థ,లమ్ములందు॥ ౧౪౬ ॥ (క) హరిముఖ దుమ్మృ
గములె సం । హరణ మొనర్చుచును వేఁట,లాడెను దేవే । శ్వరుఁడ
డాకరలాఘవమును । సుర లందఱు సూచి మిగులఁ,జోద్యం బందన్॥
౧౪౭॥ (వ) అప్పుడు ముసలహస్తయగు నావృత్రహత్య కాటుక గు
బ్బలం బోని మేనితో జముని క్రియ వెఱపుఁ జూపుచు వాసవుంబాయ
దయ్యె దానిం గాంచి యతండు వెఱచఱచి॥ (చ) జవమున సోమ
సుందరుఁడు,సంవసియించు తలంబుఁజేర వా । సవునికి దుష్టజంతువ
ధ,సల్పుటకిచ్చ జనింపకుంట న । ద్దివిజుల కెల్ల నిట్లనియె, దిక్పతినా
థుఁడు వేఁట యందు నా । కవిరళబుద్ధిగల్గియును,నయ్యది వాసెను
నిక్కవంబుగన్॥ ౧౪౮ ॥ (సీ) అక్కటికము మది,నాగుబ్బతిల్లెడి
హింసాభిరతి వీడె,నేమి యొక్కొ । యీప్రదేశమ్మున,నెయ్యదియో
విశేషమ్మొండు వెలయుని,స్సంశయముగ । నని మృగయాలీల, నమర
నాథుఁడు మాని హాలాస్యమనుక్షేత్ర,మతఁడు సొరఁగ । క్షేత్రప్రభా
వంబు,చే వృత్రహత్యయు దుర్బలమైవాని,తోడఁ జనక॥ (గీ) భయ
ముపడి వెలి నుండెను,బటుతదక్కి । యట్టు లెచ్చోట నయ్యది,యాఁ
గె నచోటు । వృత్రహత్యాస్థలమ్మని, పృథివియందుఁ । జెప్పెదరు
నాటఁగోలె న,శేషజనులు॥ ౧౪౯ ॥ (సీ) సతతము దనవెంటఁ, జరి
యించు నావృత్రహత్య లేమిని జూచి,హరిహయుండు । సంతుష్టుఁడై
శీత,సాధ్వసుఁడై బృహస్పతిని సర్వజ్ఞుని,సర్వసుమలఁ । గాంచి వృత్ర
వధోత్థ,కలుషంబు ననుఁ బాసి పోయెనుబోయెను,బోయె ననుచుఁ।బలి
కిచపలుకుల,వాగీశ్వరాదులు విని హర్షవిస్మయ,విహితచిత్తు॥(గీ)లై వి
శేష మిచట, నల రెడు నని మతి । మంతులరగు మీరు, మాకుమున్న।

చెప్పియుంటి రద్ది, చెల్లకయెట్లుండు ? నని వచించి వార , లనిరిమఱి యు॥౧౫౦॥ (వ) ఏతత్పుణ్యకదంబవనంబునఁ బరస్పరవైరంబు తొలం గి॥ (క) సింగములు నేనుఁగులు వి । హంగమరాజులును మఱియు, నహిసముదయము । బ్బాంగి పగ లేక మెలఁగుట । రంగ దమలవ స్తు విచట, రాజిలుచుండుఁ॥ ౧౫౧ ॥ (గీ) అనిన వారి మాట, లా లించి యోజించి । యేమి చిత్రవస్తు, విచట నున్న । దరయుఁడనిసు రేశుఁ, డమరగణంబుల । ననుప వార లేగి, యన్ని కడల॥ ౧౫౨ ॥ (గీ) వెదకిగంభీరతీర్థము, విమలసలిల । పూరితము గని యందలి, తీరమందుఁ । గలసి కూచుండి యొడళులఁ, గడిగి శ్రమముఁ । బా పికొని దాని వాయవ్య, భాగమందు॥ ౧౫౩ ॥ (క) కుసుమితకదంబ పిప్పల । లసితపవిత్రస్థలింగ, శంకరహితకీ । రసమూహంబులఁ గాం చిరి । యసితములం బంచవర్ణ, కాంచితతనులఁ॥ ౧౫౪ ॥ (మ) శివశంభూ పరమేశ శంకరహరా, శ్రీకంఠ గౌరీపతీ । భవనాశాయ నుచు న్భవాజ్ఞ నెపుడుఁ, భాషింపుచుండంగ నా । స్తవనీయంబులఁ గీరవాక్యముల నా, సల్మీఱ నాలించి యా । దివిజవ్రాత మచేగినీపవ నిలో, దీవ్యత్ప్రదేశంబునఁ॥ ౧౫౫ ॥ (మ) నయనానందదము న్సు ధాద్రవమిళ, న్నవ్యస్వరూపంబున । వ్యయశోభానిధి సోమసుందరమ హా, దృల్లింగముం గాంచి వి । స్మయముం బొంది జవంబునం జని నిజ, స్వామి న్విలోకించిరెమె । క్రియమర్త్యు ల్పరమాద్భుతంబొకఁ డుల, తింపం బడె న్వాసవా॥ ౧౫౬ ॥ (వ) వినుము బిల్వకదంబవృ క్షసాంద్రంబయిన యీవనంబున మహాతీర్థంబును మహాలింగంబును బొడగంటిమనుటయు వాసవుం డత్తీర్థంబుడాయం జని గురువదన మ్మాలోకించి యేని పుడేమి సేయువాఁడననిన హర్షించి వేదార్థ వేది యాంగీరసుండు విధ్యుక్తభంగి నిం దుపస్పర్శం బొనర్చి నీపేర

నీమహాలింగంబునకు విమానంబు గల్పించి మహాపాపనివృత్తి పొందెదు
నేతల్లింగంబు నారాధింపు మనవుడు నగుఁ గాక యని బృందారకు
లందఱతోఁ దీర్థమ్మున డిగ్గి సంకల్పపూర్వకంబుగ మంత్రమ్ములఁబఠి
యించి స్నాతుండై బుసుమం బలంది నిత్యకృత్యమ్ములు దీర్చి వేగన్న
లవేల్పు స్వాయంభువలింగంబును దర్శించెఁ దోడ్తో వెలి నున్నవృత్ర
హత్య కాలాగ్నింబడు తూలాంశంబు పోలె సమసె నింద్రశరీర గతం
బయిన పాపభారంబు నష్టమూలభూజంబు నోజం దూలె నిట్లువృత్ర
హత్యావివర్జితుండై పర్జన్యుండు సంతసించి విశ్వకర్మన్రావించి
యిమ్మహాలింగమ్మునకు విచిత్రవిమానం బొకండు గ్రక్కునఁ గల్పింపు
మని యానతిచ్చి తీర్థమ్మున మజ్జనంబాడి పూజార్థంబు పూలుదేర
వేలుపులం బంచి యడవులఁ గొట్టించి పుడమి నెల్ల నాదర్శంబు భా
తిఁ జేయించి యాలింగంబును మఱల మఱల నీక్షించి తచ్ఛిరోభాగం
బున నాతపశాంతి పొందెడు నిజచ్ఛత్రంబుఁ బట్టం దొడంగె నంత॥ (సీ)
సర్వదేవతలచే,సమధిష్ఠితంబునై యష్టసింహములుగ,జాష్టకంబు। నఱు
వదినలువురై,నట్టిగణేశులు భరియించు నదియును,వరచిరత్న। రత్నచి
త్రితమును,రవిబింబసమ హేమకుంభయుతంబును,గురుతరోత్క।లాంఛిత
కేతన,లసితంబును వితానమౌక్తికమాలికా, మండితంబు॥ (గీ) ఛత్ర
చామరఘంటికా,సంకలితము । విశ్వకర్మనిర్మితమునై , వెలయుస
ద్వి । మాన మే తేరఁ గాంచి వి,స్మయము నొంది । వేల్పు ఱేఁడు
గురూక్తమౌ,వేళయందు॥ ౧౫౭ ॥ (వ) అచ్చోదానిని స్థాపింపం జే
సి మగుడ విశ్వకర్మం గాంచిప్రాకారాదులనిర్మింప నానతిచ్చుడున
తండు తత్క్షణంబ॥ (క) పంచప్రాకారంబుల । నంచితబహుమంట
పముల,ననుచరశాలా । సంచయముల గోపురములఁ। గాంచనపుత్రిక
లతోడఁ,గ్రాల నొనర్చెన్॥ ౧౫౮ ॥ (వ) మఱియు దేవికిఁ బ్రాసా

దంబును సువర్ణపద్మాకరమునకు సోపానంబులును నిజతపోబలమ్మ
నఁ గల్పించిన వాఁడయ్యె॥ (ఉ) పువ్వులు గోయఁ బోయి బుధపుం
గవు లందఱు వచ్చి సామియే । పువ్వులునైన నివ్విపుల పుష్పవనింగ
న రావనంగఁ దా । నవ్విబుధాళి కిట్టులను, నచ్చన సేసెడి కోర్కి
పేర్మిమీ । రెవ్విధినేని నాకమున, కేగి సుమాదులఁ దెండు గ్రక్కు
నన్॥ ౧౫౯ ॥ (సీ) పాద్యాదికమ్ము లుంచఁ, బసిఁడిపాత్రంబులఁ గం
ధాక్షతంబులఁ, గనకవస్త్ర । మండనంబులఁ గొని, ర్మందు మీఁది
ఘటికి శివదేవుని సపర్య, సేయు పొంటె । నని యనుజ్ఞ నొసంగి,
యాకదంబాటవిఁ దా వేయి కనులతోఁ, దరువు తరువుఁ । జూచియొ
క్కండేని, సూనంబు గానక శ్రాంతిమైఁ దీర్థంబు, చెంతఁ జేర॥(గీ)
నతనిభక్తియు శ్రద్ధయు, నతని శ్రమముఁ । గాంచి సుందరనాథుండు,
కరుణతోడ । ఫుల్లకనకారవిందంబు, లుల్లసిల్లఁ । జేసె నాతీర్థజ
లమందు, జిష్ణుఁ డలర॥ ౧౬౦ ॥ (క) హేమాబ్జిని యియ్యది య ।
న్నామము తీర్థమ్మున కిడి, నళినము లెల్ల । న్నామోదుఁ డగుచుఁ
గొని సు । త్రాముం డాలింగమునకు, దాపునఁ జేరెన్॥ ౧౬౧ ॥
(వ) అట్టియెడఁ బురందరప్రేషితబృందారకులు పూజాద్రవ్యంబులసం
గ్రహించి పఱతెంచిరి వాచస్పతివిధానమ్మున నాగమశాస్త్ర మెఱిం
గిన తాపసులు సురలును జ్ఞానశక్తిమయంబగు లింగంబునందుఁ గ్రియా
శక్తిస్వరూపిణియగువిశ్వకర్మనిర్మితపీఠికను విధ్యుక్త ప్రకారంబుగఁ
జేర్చిరి మీనాక్షీదేవిని బరివారదేవతలను బ్రతిష్ఠింపించి శ్రుతీరితరుద్ర
సూక్తమ్ముల భక్తిమెయి నుడువుచుండ నచ్చరలు చతుర్విధవాద్యము
లతోఁ బాడుచు నటియింప సంక్రందనుండు నవ్యపంచామృతంబులను
శుద్ధతీర్థజలమ్ములను లింగమ్ము నభిషేకించి దివ్యాంబరాభరణంబులు
గంధంబులుఁ గనకకమలంబులుఁ బారిజాతప్రసూనంబులు ధూపదీప

నై వేద్యంబులు సమర్పించి వీనితో భక్తిపూర్వంబుగఁ బూజించి ప్ర
దక్షిణంబు లొనర్చుచుఁ బునఃప్రణామంబు లాచరించి సుందరలింగంబు
దర్శించి యేతల్లింగవాసియైన యీశ్వరుండు సుందరేశ్వరుం డని పె
ల్లుగనుగ్గడించుచు నభిధానం బిడియె నప్పు డాలింగమధ్యంబున ॥ (సీ)
తరుణార్కసన్నిభుఁ, గరుణాసముద్రుని నామానురూపసౌం, దర్యు
యుక్తు । వరదాభయమ్ములఁ, బరశుమృగమ్ములఁ గరముల ధరియిం
చి, క్రాలువాని । జాహ్నవీద్విజరాజ, శకలవిరాజితమకుటుని నవర
త్నమహితదివ్య । భూషణభూషితుఁ, బుష్పమాలాంచితు షుదతీస
మేతుని, సుస్మితాస్యు॥ (గీ) లోచనత్రయశోభితు, లోకవంద్యు । న
నిశయావనుసుందరే, శాభిధానుఁ । గాంచి జిష్ణుండు నుతియింపఁ,
గడఁగె నిట్లు । గద్గదోక్తులచే భక్తి, కలితుఁ డగుచు॥ ౧౬౨॥ (సీ)
జ్ఞాతయు జ్ఞేయంబు, జ్ఞానస్వరూపుఁడు నయి విశ్వ మేస్వామి, యా
వరించె। నెల్ల జగంబుల, సృజియించి యెవ్వండు క్రమమున రక్షించి, కడఁ
కమావు। నేమహాత్మునికంటె, నెక్కవదక్షవయన్యంబు నగు వస్తు, వర
య లేదు । ఎవని నెఱిఁగి బుధు, లెల్ల బంధంబులఁ బాసి కైవల్యం
బుఁ, బడయువార ॥ (గీ) లద్వితీయంబు నేకంబు, ననుచు నఖిల ।
వేదములు పల్కుచుండు నే, విభుని గుఱిచి । యట్టి నీపవనాలయుఁ,
డైన సోమ । సుందరుని కేనొనర్తును, వందనములు ॥ ౧౬౩ ॥
(గీ) అన్యదేవత నీసమం, బనెడు వారు । నీపవననాథ సనెదరు, ని
రయగతికి । ధరణిలో నిన్నుఁ బోలెడు, దైవ మితర । ముండు న
ప్పుడు ఖరవాజి, ఘోంగ, మెసఁగు ॥ ౧౬౪ (వ) మఱియుసూక్ష్మవ
స్తువునకు సూక్ష్మంబవు మహావస్తువునకు మహత్తవు సర్వాత్మభావం
బునఁబరిపూర్ణుఁడవు నొక్కరుండవు నీవ నీమహిమం బెఱుంగు వలం
తి యేవాఁడు గలండు క్షమియింపుమా యని శంకరు నగ్గించి భక్తి

మెయిం బరవశుండై తత్సన్నిధిని వాసవుండు సాష్టాంగదండప్రణా
మం బాచరించుటయు నమ్మహాదేవుండు॥ (ఉ) ఇంద్రుఁడ లెమ్ము లె
మ్ము వర, మిచ్చెద వేఁడుము సుప్రీతా యనం । బందీవతంసవా
క్యమునఁ, బయ్యనలేచి సిబద్ధహస్తుఁడై ౧౦సాంద్రముదంబు మీఱఁగను,
శక్రుఁడు విన్నపమిట్లు సేసెను । క్షేంద్రపతాక నీకరుణ, నిమ్యోడఁ
గంటిఁ ద్వదీయలింగముఁ ॥౧౬౫॥ (చ) తొలఁగెను మత్కృతాఘము
ల, తోడనె వృత్రవధాఘ మివ్వ డే । నలరితి నేమి కోర్కి గల,
దైన నొకండు వరంబు వేఁడెద । న్సలలితయుష్మదంఘ్రిజల, జద్వ
యమధ్వభిలాషి మన్మన । శ్చలమధుపంబు నిశ్చలత, సన్నిధినుండ నొ
నవుఁ నిచ్చలుఁ॥ ౧౬౬ ॥ (వ) అనిన శంకరుం డిట్లనియె॥ (క) నా
కతిభక్తుఁడ వైతివి । ప్రాకటముగ నీదు భక్తి, ప్రస్ఫుట మయ్యె ।
న్నేకొను మిచ్చెదఁ బ్రీతి । న్నాకాధిప మరల నొక్క, యధికవరం
బుఁ॥ ౧౬౭ ॥ (గీ) ఈ విపు డొసంగిన విమాన, మిల నెపుడును।
వాసవవిమాన మనఁబడి, వాసి కెక్కు । క్షేత్ర మియ్యది సేగిని, జెం
దకుండుఁ । బ్రళయకాలంబు నందును, బాకవైరి॥ ౧౬౮ ॥ (శా)
బాణాగ్నిం జెడు పట్టణత్రయిని మ, ద్భక్తౌఘ మెబ్భంగి న । క్షీణం
బై విలసిల్లె నప్పగిది మ, త్క్షేత్రంబు హాలాస్య మీ । క్షోణిం గల్పము
నందుం నేనడఁగ దో, సుత్రామ నాచేత వ । క్కాణింపంబడు నీయ
దెల్లయునుని, కక్కం చౌను జింతింపఁగఁ॥ ౧౬౯ ॥ (వ) వెండియు
నుపపాతకులేని మహాపాతకులేని మదీయక్షేత్రంబుఁ జొచ్చి విగతపా
పు లౌదురు మల్లింగదర్శనంబుదుర్లక్షంబు భోగమోక్షదంబైన పూజ
నం బెట్టు సిద్ధించు ననిన వేల్పుతోఁ డిట్లనియె॥ (మ) గిరిజానాథ త్వ
దీయలింగము మహా, ర్ఘేయంబు గన్గొంటి నే । దురితాళిం బొలఁగిం
చుఁ గావుననుద, త్పూజాక్రియన్నిత్యము । న్విరతిం బొందక చేయు

కోర్కి యొదవె, స్వర్గంబ నాకట్లు గాఁ । గరుణింపం గదె నావు
డుం బలికె శ్రీ, కంఠుండు గంభీరతన్ ॥ ౧౭౦ ॥ (వ) ఋతువుల
వసంతంబును మాసంబులఁ జైత్రంబును దిథులఁ బౌర్ణమాసియు న
క్షత్రంబులఁ జిత్రయు నెక్కు డయ్యె నయ్యన్నియు నొప్పు దివసంబు
ప్రతివత్సరంబున వచ్చు నచ్చో నీవిచ్చటి కమరులతో నరుదెంచి తీర్థ
మ్మున మజ్జనం బాడి హేమకమలంబుల లింగమూర్తి న్నన్ను శాస్త్రో
క్తవిధి నర్చింపుము తత్సమయంబునఁ జేయంబడిన స్నానదానజపహో
మాదులం దద్దయు ఫలం బయ్యెడి నని యెఱింగి ధీమంతుండు నిఖిలకి
ల్బిషంబులు నిర్మూలింప యథాశక్తిని స్నానదానాదులఁ జేయునది
యట్లొనర్చితివేని నీకుం దొల్లింటికంటె భూతియుఁ దేజంబును య
శంబును మహిమయు నతివేలంబుగం గ్రాలును విజయం బెల్లెడం బొ
రసి నిర్జరులం గూడి యిపుడు దివంబున కరుగుము చిరకాలంబందుమ
హాభోగంబులం గుడిచి యంతంబున మత్సాయుజ్యంబునం దెదవు ॥ (క)
నీవొనరించిన సన్నుతిఁ । బావనమతివై పఠించు, పంచజనునికిన్ ।
దేవేంద్ర యిత్తుఁ బురుషా । ర్థావళితథ్యంబుగాఁగ, హర్ష మెల
ర్పన్ ॥ ౧౭౧ ॥ (చ) అని హరికి వరంబొసఁగి, యప్పుడు లింగము
నందుఁ దాఁ ద్రిలో । చనుఁడు మొఱంగె శంకరు ప్ర, సాదము నిట్టు
లు పొంది ప్రీతివై । వినుతి యొనర్చి క్రమ్మఱను, వృత్రసపత్నుఁడు
చుట్టి వచ్చి భ । క్తిని నతుఁడై యుమాదయిత, దేవుని సన్నిధి విశ్ర
మించియున్ ॥ ౧౭౨ ॥ (వ) అట్లు హృదయకమలవాసి నీశ్వరుని
ధ్యానించి పంచాక్షరీమంత్రం బష్టోత్తరశతవారంబులు జపియించి సో
మసుందరేశ్వరా మదపరాధంబు క్షమింపు మని విన్నవించి పూజాక్రి
యాపూర్తిం జేసి యుమాపతికి నిజగురుండైన బృహస్పతికిం బ్రణమి
ల్లి తన్ను నిర్దోషునిఁగా వగచి యచ్చరలతో నాకంబునకేగె నాఁటం

గోలెవాసవుండు ప్రతిదివ్యవత్సరంబును జైత్రమాసంబున చిత్తానక్షత్ర దివసంబున సమాగతుండై సుందరేశ్వరు నర్చించుచుండు॥ (క) ఉరుదోషామయములఁ గడు । హరియించి శుభమ్ము లొసఁగు, హాలాస్యమహే । శ్వరప్రథమలీల యియ్యది । ధరణి జనులు వినఁబఠింపఁ, దగుభక్తిమెయిన్॥ ౧౭౩ ॥ (వ) అనుటయు వసిష్ఠాదు లిట్లనిరి.

(*) రెండవ లీల. (*)

(ఉ) ఓమునిచంద్ర పుణ్యకథ, నుత్సుకత న్వినుకారణంబున । న్నే మ్మనమారచిత్తులము, నిక్కము వెండియు శంభుదేవుఁ డే । మేమియొనర్చె దాని వచి, యింపుమ సొంతముగాఁగ మాకు నా। నా మధురంపు వాక్కు విని, హర్షముతోడ నగస్తి యంతటన్॥ ౧౭౪॥ (క) వాసవమాతంగము దు। ర్వాసుని శాపమునునీప, వనపతికరుణం। బాసిన యాలీలఁ దపో। భాసురులౌమునులతోడఁ, బలుకఁదొడంగెన్॥ ౧౭౫॥ (ఉ) తొల్లి రణంబునన్ ఖలులఁ, దొల్లిటవేల్పులఁ ద్రుంచి దేవరా । జుల్లమునందు మోద మిగు, రొత్తమహాజయయుక్తుఁడై ఘువిం । దెల్లనికొండఁ బోని ఘన, దివ్యగజంబుఁ జతుర్విషాణి రా । జిల్లెడు దాని నెక్కి సుర, సిద్ధులు లోనగు వారు గొల్వఁగన్॥ ౧౭౬ ॥ (వ) ఇట్లువింటి ప్రోలిం జేరి సుర లర్పించు నప్పనంబులం బరిగ్రహించియోలగం బుండె నట్టిచో దుర్వాసుండు కాశికిం జనినవాఁడై సర్వతీర్థంబులందు స్నాతుండై సమస్తలింగంబుల నర్చించి కామేశ్వరనామలింగంబు ప్రతిష్ఠించి పూజించి ప్రదక్షిణనమస్కారాదుల శంకరు సంతుష్టుం జేసిదర్శించుచుఁ దత్సన్నిధి నుండ లింగశిరస్స్థితకమలం బొకండుపుడమిం బడినం దానిం బ్రీతిమెయిం గైకొని యాముని నిజేచ్ఛం గ్రుమ్మఱుచు నొకదివసంబున సహస్రాక్షు నీక్షించి యాశీర్వదించి॥ (సీ) హరుప్రసాదంబని, యతని కక్కమలంబు నిచ్చిన నొకకేల, నింద్రుఁ

డద్ది। గయికొని జయరమా, కాంతావిమోహితుఁడై నిజమకుటమం,
దాదరమునఁ । దాల్పక చౌదంతి, తల నుంచెఁ దచ్ఛిరశ్చాంచల్యము
నఁ దమ్మి, జాతి పుడమిఁ । బడిన దానిని గాలఁ, బలుమాఱుఁ ద్రొ
చు దైవవశంబునఁ, దద్ద్విషంబు॥ (గీ) చాలఁ బొవరున నిబ్భంగి, ఫ
లువుచుండఁ । గాంచి దుర్వాసుఁ డధికకో, పాంచితుఁడయి। యిం
దు నైరావణము శపియింపఁ బూని । యిట్లు వచియించెఁ దాన
మ, రేశుతోడ॥ ౧౭౭ ॥ (మత్తకోకిల) పాకశాసన నీవు దానవ,
భద్రవర్గజయాత్తగ । ర్వాకరుండవు నన్ను మాని గ,ణాధము న్వ
లె నెంచి నే । నీకొసంగిన తమ్మి మాళిని, నిల్ప వైతివ మెల్లరు ।
న్నాకు లన్యులొసంగఁ గైకొనె,దమిఁ లి న్వేలిఁ జూపుచు౯॥ ౧౭౮ ॥
(గీ) కోపతపములు రెంటను,గొలిఁదిమీఱు । నన్నుఁ గనుఁగొనవైతి
వి,నయముతోడఁ । గానఁ బాంథ్యావనీశుండు,కనలి నీదు। శిరముఖం
డించుఁ గావుత,శీఘ్రముగను॥ ౧౭౯ ॥ (వ) మఱియు నైరావతం
బల్పగజంబయిపుడమిం గ్రుమ్మరు నని శపియింప వాసవుండుత్తమియిం
పుమని పునఃపునఃప్రణామంబు లొనర్చె వెండియు నిఖిలదేవతలుం జే
మోడ్చి పెక్కువితంబుల వేఁడి శాంతుం జేసి మునీశ్వరాయగ్నికతం
బునం గాక తోయంబున కుష్ణత స్వభావంబునంగలదె కారణంబునికిం
జేసి మీకుఁ గోపంబు పొడమెఁ గృపమైఁ బ్రసన్నుండవు గమ్మా యను
టయు దుర్వాసుం డిట్లనియె॥ (సీ) అనిమిషులార నే,నాడిన వాక్యం
బు వారింప నింక నా,వసము గాదు । వాహనయుక్తుఁడౌ,వాసవుం
డు మదీయశాపమాత్రమ్మునఁ,బాపి గాఁడు । శివునికి ద్రోహంబు,చే
సిన వాఁడయ్యె వారణాసీక్షేత్ర,వరమునందు । నేఁ బ్రతిష్ఠించిన,నిరు
పమ కామేశ్వరాఖ్యలింగంపుద,యాత్మకమగు॥ (గీ) నంబురుహమాద
లం దాల్పఁ,డయ్యె వజ్రి । యదువునం గరి దాని హూ, పఱఁగఁద్రొ

కైకొ । నీశుని బ్రసాదమందు ను, నపేక్షయేని । ధిక్కరణమేనియఘ
మున, కీక్కొ గాదె॥ ౧౮౦ ॥ (క) ఘనమగు నద్దోసంబును । వెనుకొని
హరియింపఁ జాలు, వెర వెయ్యెడల । న్వినలేదైన నుమేశుం । డన
ఘుఁడు మును నాకుఁ దెల్పె, నది వినిపింతున్॥ ౧౮౧ ॥ (గీ) పాపశా
పనివృత్తికిఁ, బలు కువాఁడ । వేదచోదితమును ఘోర, వికృతపాప । శాపహ
రమును భూలోక, శర్వలోక । మనఁగ నొక్క శివక్షేత్ర, మవనిఁ గలదు॥
౧౮౨॥ (ఉ) అందు సువర్ణపద్మఖని, యానొక తీర్థము లోకవిశ్రు
తా । సుందరసోమసుందరము, నాఁబడు లింగము నున్న దెవ్వారై । నం
దుదలేని పాపములో, నచ్చిన వారలు ఘోరశాపముం । బొంది భ
యంబున న్వడఁకు, పూరుషులుం దరియింత్రు తత్కృపన్॥ ౧౮౩ ॥
(వ) మఱియు (ఉ) ముక్తిని గోరువారలును, ముఖ్యముగాఁ జనిహే
మపద్మినిన్ । భక్తి మునింగి నీపవన, భర్తను గన్గొని నంత దోషని।
ముక్తతఁ గాంచి కోర్కులను, యాధిఁగఁ బొందఁ గలారు క్షేమసం।
యుక్తికి వాసవుండు గజ, యూథవిభుండును వచ్చి యచ్చోటన్॥ ౧౮౪
(వ) శ్రీహాలాస్యేశ్వరు కృపాకటాక్షంబువలన శాపముక్తు లయ్యెద
రు పాండ్యమహీపాలుండు వజ్రిమకుటంబు మాత్రము ద్రెంపం గల
వాఁడు శతహాయనంబు లైరావణంబు పుడమిం గ్రుమ్మరి యాహాలా
స్యేశ్వరునికి మ్రొక్కి శాప ముక్తం బయ్యెడు మని యుగ్గడించి దుర్వా
సుం డయ్యరవిందంబుఁ గొని యాదలం దాల్చి నిజేచ్ఛం జనియెనంత ॥
(చ) సురగజ మాయమోఘమగు, సువ్రతి శాపము కల్మి నల్పకుం।జర
మయి దంతయుగ్మమున, శ్యామలవర్ణమునం జెలంగితాఁ । గర్భుల
ను గూడి కానఁ దన, గర్వము పోవిడి దుఃఖితాత్మమై । తిరుగుచుఁ బె
క్కులేఁడులు క్షితిం గడ పెం దదనంతరంబునన్॥ ౧౮౫ ॥ (గీ) దై
వశమునహాలాస్య, తలముఁ జొచ్చి । శాపశాంతికిఁ దొంటియూ, సం

యమీంద్రుఁ । డాడియున్నమహోపాయ,మప్పు డెడఁద । వగచిము
నిఁగెను దత్తీర్థ,వారియందు॥ ౧౮౬ ॥ (గీ) స్నానమాత్రమ్ముతో
శాప,జనితపాప । మపుడు నశియించి తనకు దే,హంబు తెలుపుదం
తములు నాల్గుగాఁ గని,సంతోసించి । యిభము శంకరుసన్నిధి, కేగు
దెంచి॥ ౧౮౭ ॥ (సీ) సర్వబృందారక,సంపూజితంబును వరదిగ్గజా
ష్టక,వాహితంబు । నగు విమానంబునం,దభవలింగముఁ గాంచితీర్థో
దకంబులఁ,దెచ్చిభక్తి । నభిషేక మొనరించి,యమరంగ గంధాదిపం
చోపచారస,పర్యసేసి । వివిధ స్తవంబుల,వినుతించి తద్దయు మందరే
శుని కభి,వందనంబు॥ (గీ) చేసి నిలుచుండి హాలాస్య,వాసుతోడ। మ
త్కులస్థులు భాగ్యంబు,మైఁద్వదీయ । నిలయధారణకైంకర్య,నిరతు
లగుచు । నున్నవారలు వారితో,నన్నుఁ జేర్పు॥ ౧౮౮ ॥ (సీ) అన
వరతము నీప,దాబ్జకైంకర్యంబు కరుణింపుమా యుమా, కాంతయను
డు । నాలించి శంకరుం,డాదృతిమైఁ బల్కె బలవైరి వన్మహా , భ
క్తుఁ డతని । వాఁడవు నీవును,వానికి సముఁడవు గావున భరియింపు,
కడఁక నతని । నదియ నాసమ్మత,మనఁ జతుర్దంతి ముక్కంటితోన
నుభక్త,కల్పభూజ॥ (గీ) యేనుదుర్వాసు శాపంబు,నెడరు వడసి।మీ
కతంబునఁ బాసితి,మీవిమాన । భారము వహించి యున్నట్టి, వార
ణముల । యందు వలె నిందు నాపయి,నక్కటికము॥ ౧౮౯ ॥(క)
నాయీవిన్నపమును విను । మోయిందువతంస యనిన, నురుదయను
శివుం । డోయీయట్లగుఁ బొమ్మని । యాయీశుఁడు కన్మఱంగె,
నాశ్చర్యముగన్ ॥ ౧౯౦ ॥ (మ) ఘనపాపంబుల ఘోరశాపముల
వే,గంద్రోయు శ్రీనీపకా । ననముం బాయుట కిచ్చగింపకయ యా,
నాగేంద్ర మీశానుచెం । తను దీర్ఘంబొకఁ డాత్మపాదముల చే,తం
గ్రొచ్చి తత్తీరమం । దునెస్థాపించెను విఘ్ననాయకునిఁ బో, త్తోడక

మహాలింగముల్॥ ౧౯౧ ॥ (వ) అట్లు స్థాపించి యాలింగంబున కై
రావతేశ్వరంబని నామం బిడి యద్దాని నావినాయకునిఁ బ్రత్యహంబు
పూజించుచు సుత్రాము నట్లు భూలోకశివలోకమం దైరావణంబు పె
ద్దకాలంబు ముదంబుండె ॥ (క) సురపతి యైరావతు శా । పరిహి
తునింగా నెఱింగి,ప్రమదముతోడన్ । కరినాథుఁ దోడుకొని దివి। క
రుదెమ్ము జవమ్మున నని,యనిచెన్ దూతన్॥ ౧౯౨ ॥ (వ) శతమ
ఖు నాజ్ఞాభయమున । మతిమంతం బభ్రగజము,మధురాపురని।గఱత
మై దానికిఁ దూపుఱన । నతులంబగు మాడు వాక్కుఁ,డం దొనరిం
చెన్॥ ౧౯౩ ॥ (వ) పిదప నిజస్వామినామంబున నింద్రేశ్వరమనులిం
గంబుఁ బ్రతిష్ఠించి పూజించి యాక్షేత్రముం బెడవాయక సుఖంబుం
డెఁ గ్రమ్మఱం బురందరుండు సందేశ హరు నొక్కరుం బంప నొడ
యని యానతిమై నైరావణంబు త్రిదివంబున కరిగె॥ (సీ) కుంజరం బ
డుగునఁ,గ్రొచ్చిన తీర్థఱంబు గజపుష్కరిణి యని,ఖ్యాతి వడసెఁ। దీర
స్థగణపతి,స్థిరఁబేరొకనం బడెనై రావతవినాయ,కాహ్వయమున।గజ
పుష్కరిణియందుఁ,గరము ప్రీతిం దీర్థఱమాడి యైరావతే,శాఖ్యలింగ।
దర్శఱన మొనరించు,దానఁ బాపంబును శాపంబుఁ బొలియును, సత్య
ముగను॥ (గీ) హరిహయాజ్ఞ వలన,సురపురిఁ జొచ్చెడు । వీధినభ్ర
గజము,వేగ లీల । వీధిఁ బరుగిడినది,వెలసెఁ గుంజరధావ । నంపు
వీధి యనెడి,నామమునను॥ ౧౯౪ ॥ (వ) మఱియు సుత్రాముపంపు
న నేనిక యునికిం జేసి యాప్రోలు నేఁడు నైరావతి యనం బడిమె
డు నిదియు న్నాక యింద్రేశ్వరలింగంబుం గాంచిన వారు పదునలువు
రింద్రుల పర్యంతంబు దివి నుందురు హాలాస్యేశ్వరుం డిట్లైరావతు
ని శాపముక్తుం జేసినవాఁడై యనుగ్రహించె॥ (క) హాలాస్య విభుని
రెండవ । దౌలీల వినెడు జనముల, యఘచయమునుని। మూఁఱలింపఁ

జాలుభక్తి । శ్రీలాలితచిత్తమానస, శేఖరులారా॥ ౧౯౫॥

(*) మూడవలీల. (*)

(క) దేవస్నపవనము పురి । గా నమ్యోను సుందరేశ, కరుణాలీల । న్దానిం జాపెద వినుండీ। మానులు జననంబు సుకృతి, మంతముగాంగన్॥ ౧౯౬ ॥ (వ) అట్లు విమానంబు స్థాపించి సంక్రందనుండు చనిన నాంటంగోలె భోగమోక్షంబుల పొందెడు దెలగంటులు నిచ్చలు సోమసుందరు నర్చించుచుందురు సోమవారము నాంటి శేయిన్నృత్తగీతవాద్యయుక్తముగం బెద్ద సేవింతు రిట్లు పెక్కేండ్లు సన్నపిదప శివప్రియంబులైన బిల్వవృక్షమ్ముల మిన్నంటిన యన్యభూరుహంబులం గాననంబు దళము కొని యుండ నందు నరసంచారమ్ము లేమిం దిలకించి యచ్చోంబ్రోలి న్నిర్మింపనుమాదేవి జీవన్ముక్తిపురీశు నమ్మహాదేవుని వేఁడుచు న్నంత ॥ (మ) ఒక వైశ్యుండు ధనంజయాహ్వయుండు ధ, ర్మోద్యోగదత్తుండు ద్ర్యం । బకపూజారతుఁ డాజిక్తార్థవితతి, న్భక్తాళి కర్పించుచు । న్సకలేశవ్రతజాల ముఖ్యతమతాం, చతోస్సోమవారవ్రతో । త్సుకుండై తన్నిశఁ బూజసేయు నియతి, న్మాలిన్మహాదేవునిన్॥ ౧౯౭ ॥ (వ) ఇట్లు శివరాత్రిం బోలె నారేఁబ్రతియామంబున శ్రద్ధమై నభవు నర్చించుచు ననవరతమ్ము ద్రవ్యమ్మున ధర్మమ్మె సలుపుచుండె॥ (క) తనదగు కల్యాణపురం । బున నుండి ధనంజయుండు, పొసఁగ న్వ్యాపా । రనిరతమతిఁ బశ్చిమదిక్కునకుంజని యచటఁ దిరిగి, కోమటి యంతన్॥ ౧౯౮ ॥ (క) ధన మమితముగను సంపా । దనమొనరఁగఁ జేసి దానిఁ, దగు వితముననై । కొని తన ప్రోలి తెరువునం । జను వాఁ డమ్మేం బ్రతిదివసంబును వడిగన్॥ ౧౯౯ ॥ (క) కతి పయదినముల కాతం । డతులకదంబవన మునకు, నావిధివశత । న్మతిమంతుం డరిగె నహా! పజ

తిగ్రుంకె న్నెలవు లొంచెఁ, బక్షిమృగాదుల్॥ ౨౦౦ ॥ (క) క్రమవర్ధమాన మగుచుం । దమ మర్యాదనాచరించె, దారుణసింహా। ది మహామృగములు సంతస । ముమరఁగఁ జరియించఁ దొడఁగె, నవ్వనమందున్॥ ౨౦౧ ॥ (వ) అట్లు నిర్జనంబై యున్న వనంబం దావైశ్యుండు సోమవారోపవాసంబున బడలి తద్దయు బెగ్గిలి నిష్క్రియుండై హాలాస్యనాయకవిమానంబు దరిం జేరి యొండు కడ కరుగఁజాలమిం జింతించుచుండెనట్టియెడఁ దల్లింగారాధనార్థంబు జేశే లేగుదెంచి హేమాబ్జిని నుపస్పర్శనం బొనర్చి నృత్తగీతాదులం బూజ నుపక్రమించుచు భక్తభయహరుండగు హాలాస్యేశుండు ధనంజయునికి దివ్యదృష్టి నొసంగ వాఁడును సుపర్వుల రూపంబు విలోకించి విస్మితుండై॥ (వనమయూరవృత్తము) దేవతలతోడఘన, తీర్థజలమందా । ప్లావ మొనరించి కడు, భక్తి శివదేవు । న్భావమున నెంచి తన, భవ్యనియమంబు । న్భావనుఁడు తీర్చె శివ, భక్తవిభుఁ డమ్మైన్॥ ౨౦౨॥ (వ) ప్రదక్షిణంబు గ్రుమ్మరి విమానంబు విలోకించి యేకతంబ లోనికిం జొచ్చి దేవార్చితలింగంబు దర్శించి సాష్టాంగం బెఱంగి లేచి సురాపచితిం గాంచుచుఁ దాను వలసిన సామగ్రిం దెచ్చి యుంటంజేసి కస్తూరీకుంకుమాది గంధద్రవ్యంబు లెల్లఁ బన్నీటంగలిపి లింగమూలమందర్పించి కొండాడి చేమొగిడ్చి సన్నిధిమంటపంబునఁ దనగురు వాసంగిన లింగమును బ్రతియామంబునఁ బూజించి సోమవారవ్రతేచ్ఛుండు గావున సురార్చితహాలాస్యుం గాంచి నేధన్యుండ ధన్యుండ నని యెడఁద వగచి దివ్యనృత్తగీతవాద్యంబులను దేవదర్శనంబునను దన్నిశ నిముసంబు వడువునం గడపె॥ (సీ) వేగిన పిమ్మట, వేదాంతవేద్యుండు సుందరేశ్వరుఁడు స్వచ్ఛందుఁడుమును । వానికిచ్చినదృష్టి, వారింపక త్తటి వనమధ్యగతలింగ, మును విమాన । మాత్రమ్ముఁ గనుఁ

గొని, ధ్యానసమం బిడే ముని పగిది గూరుచు, నమ్ర మొంది । భక్త
వత్సలుండునై, భవ్యప్రదుండునై హాలాస్యనాథుని, యాదరమున ॥
(గీ) రక్షితుండయి వైశ్యుండు, రహిఁ జనింపఁ । బద్ధతి మెఱింగి క
ల్యాణ, పట్టణమున । కేగి నిజభవనంబున, కెలమిఁ జనక । జగతి
నేలెడు పాండ్యేశు, నగరు సొచ్చి॥ ౨౦౩ ॥ (ఉ) ఆమహీపాలునొ
ద్దకు ర, యంబున నేగి ధనంజయుండు తా । యామినివార్తఁ జెప్ప
విని, యబ్బురమైన శివప్రభావమా । స్వేమమి నెంచి భూపతిని, శీఘ్ర
నిఁ గూర్కొడు నీపకాననో । ద్ధామనివాసి యీశ్వరుఁ డు, ద్వారకృ
ప న్ఘునసిద్ధవేషియై ॥ ౨౦౪ ॥ (వ) కల్యాణపురీవల్లభుండు నిజ భ
క్తి యుక్తుండు నగు కులశేఖరపాండ్యునికి స్వప్నమం దిట్లుపన్యసిం
చె॥ (ఉ) రాజకులావతంస గుణ, రత్ననిధీ కులశేఖరా మహా। పూ
జిత నీపకాననము, పొల్పుగ నున్నది పశ్చిమంబున । న్నాజిలుచుండు
నందు నమ, రప్రభునిర్మితమద్గృహంబు త । ద్భ్రాజితకాననం బ
వును, బట్టణవర్యముగాను నీకొగిఁ ॥ ౨౦౫ ॥ (చ) అని శివుఁ డం
తఁ గన్మొఱఁగె, నచ్చెరువొప్పఁగ భాస్కరుండు సం । జనితుఁడుగా
మహీశ్వరుఁడు, స్వప్నకథ న్సచివాళికి న్వచిం । చినఁ గడు విస్మయం
బు గని, శ్రీగళుఁ డాడినయట్లు మీరలిం । పొనరఁ బొనపఁ గావ
లయు, నో నరపాలక నాఁగ నమ్మెయిన్ ॥ ౨౦౬ ॥ (సీ) అమ్మ
హావని కేగి, యట నింద్రనిర్మితప్రాసాదమును హేమ, పద్మినిఁ గని ।
మంత్రులతోఁ బాండ్య, మహీపతి తీర్థమ్మునందు మునింగి స్వా, యం
భువమ్ము । నగు లింగమును జూచి, యత్యంతభక్తిమైఁ బ్రణమిల్లి తావె
లం, పలికి వచ్చి । కలయఁ గానం గని, కులశేఖరుఁడు దానిఁ బట
భేదనము సేయఁ, బూను తఱిని ॥ (గీ) శివుఁడు స్వప్నమునం దెట్లు,
సిద్ధరూపుఁ । డై కనంబడె నట్టివాఁ, డై నృపాలుఁ । గాంచి పుర

సీమ నెల్లఁ జూ, పించివేడ్క । నచటనె. మొఱంగెఁ జూపఱు , ల
చ్చెరువడ॥ ౨౦౭ ॥ (సీ) ప్రగ్గడలకు నిట్లు, పాండ్యేశ్వరుం డనుస్వ
ప్నకాలంబున , శంభుదేవుఁ । డే వేసమును దాల్చి , యేతెంచి భా
షించె నద్దాని ధరియించి, యాదృతిమెలఁగు । నయనగోచరుఁడయి ,
నగరి సీమాక్రమ మిపుడు దెల్లంబుగ , నెఱుఁగఁ జూపి । యంత
హితుం డయ్యె , ననవుడు నొడయని వాక్యమాకర్ణించి, వారలు
కడు॥ (గీ) నద్భుతం బంది నీకు శ్రే, యోభివృద్ధి । జనములకుఁ బ్రో
వు నొడఁగూర్ప , శంకరుండు । హేమగర్భాద్యగోచరుం , డీవన
మున । నక్షిగతుఁ డయ్యె నంచు ని , ట్లనిరి మఱియు ॥ ౨౦౮ ॥
(శా) ఈనీపాటవిలోఁ బురోత్తమము న, య్యాశానుకంపాప్తి నీ ।
వానందాత్ముఁడవై యొనర్ప వలెఁ బాం, డ్యాధీశ నిక్కంబుగా ।
నానానేకపసింహరాజితవిమా , నంబు న్న దిచ్చోటయి । ద్దీని న్వ
ప్రము గోపురాదులను జి, త్రింపింపు రత్నాళిచేఁ॥ ౨౦౯ (వ) అ
నవుడుఁ బార్థివుండలరి యడవి నెల్లఁ గొట్టించి భూమినంతయు స
మస్థలిం జేయించి శివప్రాకారగోపురాదుల దశదివసంబుల కభినవం
బులుగఁ జేయించిన వాఁ డయ్యె మఱియు ॥ (సీ) సుందరగృహరా
జి, శోభితంబువిచిత్రవేదికాపుత్రికా , విలసితంబు । నున్నతధ్వజతో
ర , ణోరురంభాస్తంభభూషితంబును నైన , ప్రోలు గాఁగ । గహ
నంబు నొనరించి,కమనీయఫుల్లారవిందకల్హారమ, రందపాన।సంతుష్టమ
ధుకర,చయతటాకంబుల మాతులుంగలవంగ,చూతబిల్వ॥ (గీ)నారికేళ
పనస, నారంగజంబీర । వకుళనిచుళతుంగ, వంజుళాది । విటపియుత
ములైన, విపులోపవనముల । నిలిపెనందుఁబాండ్య, నృపవరుండు ॥
౨౧౦ ॥ (వ) వెండియు యజ్వలను సర్వవిద్యావిశారదులగు భూ
సురులను నీమలైన క్షత్రియులను వైశ్యశూద్రులను బ్రతిలోమానులో

మాదీతరజనంబును రావించి యచ్చోట వసియింపం బంచి శివస్ప్రష్టు
లైన గంగాతీరస్థవిప్రులం బిలిపించి కామికాదిసిద్ధాంతంబులచే మహా
లింగంబు నిరతం బర్చింప వేఁడి వారికి వృత్తినొసంగి మహావిభవం
బులతో లింగంబుఁ బూజింపించుచుండె॥ (క) గుడి కీశదిక్తలంబునఁ గ
డు వింతగు మాడు గొకఁడు, గట్టించియటఁ । మృడభక్తిపరాయ
ణుఁడై । తడవు వసించుచును భూమి, ధవుఁడుత్సుకతఁ॥ ౨౧౧ ॥
(క) కాలత్రయి లింగార్చన। మేలుగఁ జేయుచు సుఖంబు, మెంయిఁ
దానుండెఁ । వేలుపుతేఁడు సురాలయ। మేలుచు విలసిల్లు భట్టు,లీ
శుని యొద్దఁ॥ ౨౧౨ ॥(మ) హరిశార్దూలవరాహభల్లశరభా,
ద్యానంతసత్త్వాళిసం । చరితం బావని యేరిచే నమలగా, సల్పంబ
డుఁ దీనికెవ్వరు సంరక్షకులంచుశంకరపద,వ్యాసక్త చిత్తుండుత। న్న
రపాలుం డిటు చింత నొందఁగజగ,న్నాథుండుదంచత్కృపఁ॥౨౧౩॥
(చ)ఎఱిఁగి జటాశశాంకకళ, నెన్నఁడు విష్ణుపదీజలంబు గ్రుచ్చఘన
వర్షదంభమునఁ,జాల్గొనఁగాఁ గురియించియప్పురిన్మఱిమఱిఁ బావనం
బుగను, మాదయితుం డొనరించివీటి నేమఱకనిశంబు బ్రోవమిను,మా
టగ నిట్లనుభూమిపాలుతోఁ॥౨౧౪॥(వ)పాండ్యేశ్వరాయిచ్చోటికిఁదూ
లిదెస భైరవుని వలకడ సప్తమాతృకలనుబడమరమహావిష్ణువునుదాకడ
భద్రకాళిని స్థాపింపు మనవుడు నొడయం డత్తావుల గిము లొనర్చి
యవ్వేల్పుల నిల్పి శాస్త్రోక్తమార్గమ్మున నిత్యము పూజింపించెంబిద
ప నాప్రోలు నాలుగాలయంబులతో విఖ్యాతం బయ్యె నగరీమధ్యస్థది
వ్యవిమానంబున వసియించి సోమసుందరుండు భక్తులకు భుక్తిముక్తు
సొసంగుచుండె॥ (సీ) కులశేఖరాహ్వయ,కువలయాధీశుండు హాలా
స్యనాథమ,హానుకంప । నొడమె గల్గి కుబేరు,నుద్దినమై పోరుల శత్రు
లఁ బరిమార్చి,సార్వభౌముఁ । డైరూపశీలశౌ,ర్యాదుల నరయంగ

నసముద్రా మలయధ్వ,జాఖ్యునుతుని । బలరిపుఁడు జయంతుఁ,బడసి
న పగిదివునఁ గని యాయు వేలేండ్లు,మనిచి యవని॥ (గీ) స్వప్నమునభ
వు నానతి,వడసి స్వతన । యునకు సింహాసనమునఁ దీ, ర్థోదకా
భిషేకపూర్వకముగ రాచ, చిన్నె లొసఁగి । కొమరుతో నిట్టులను
గారవమున నతఁడు॥ ౨౧౫ ॥ (క) నిరతంబు సుందరేశుని । చర
ణాంబుజసేవ భక్తి, సల్పుము వత్సా । పొరయుదువు భుక్తి ముక్తు
ల । వెర విద్దియ యందుఁ గలిసె, వివిధవిధములన్॥ ౨౧౬ ॥(వ)
అవ్వలరగుల శేఖర రాజర్షి గర్భ దేహంబు ప్రవేశించి లింగంబునకుఁ
బ్రదక్షిణంబు సుశ్రిమ్మరి నమస్కరించి సర్వజనదృశ్యమానుండై సశరీర
సాయుజ్యం బొందిన వాఁడయ్యె ॥ (క) వినుచదువు వారి యఘము
లఁ । బొనుఁగుపడం జేసి యిద్ది,పుణ్యంబుల శ్రీ । ధనధాన్యాదులనీ
యం।జను హరుని తృతీయలీల,సంయములారా॥ ౨౧౭ ॥ (వ) అనిన
విని వసిష్ఠాదు లటమీఁది లీల నెఱింగింపు మనుటయు॥ (ఉ) భాసుర
వల్లవీలసిత,బర్హిణవారిద గర్వితాసుర । త్రాసకరాసి భక్తజన,
తాహృదయాబ్జమరందపానస । ల్లాసపదద్విరేఫ శ్రుతి , లాలసపు
ణ్య ఫలస్వరూపరా । భాసహితోజ్వలాపరసు, ధర్మగుణాకర వై
రిభీకరా॥ ౨౧౮ ॥ (క) సూరనుతచరణా వేంకట । గిరిపురశరణా
శరణ్య, కీర్త్యాభరణా । కరుణారసవరుణాలయ । తరుణారుణస
న్నిభప్ర,తాపాటోపా॥ ౨౧౯ ॥ (మాలిని) సకలనిగమవేద్యా, స
జ్జనక్లిప్తపాద్యా । వికలితకలుషాళీ, వీరసందోహమాళీ । బకద
నుజవిదారీ,పార్థసంతోషకారీ । సుకవివచనగేయా, శోషితానంత
మాయా॥ ౨౨౦ ॥

(గద్యము)

ఇది శ్రీరాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రమేయ శ్రీరా

జగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తిరుమల సెట్టి
సుబ్బన్నదాసపౌత్త్రనాదన్నదాసపుత్త్రసుగుణావాసజగన్నా
థదాస ప్రణీతంబైన శ్రీహాలాస్యమాహాత్మ్యంబను మహాప్రబం
ధంబునందుఁ గథాప్రారంభ ప్రశ్నవిధియు క్షేత్ర తీర్థలింగమ
హిమాభివర్ణనంబును వజ్రాయుధసంపాదనంబును వృత్త్రా
సురవధయును దుర్వాసుచే నింద్రరావణులు శప్తులగుటయుఁ
దద్విమోచనంబును ధనంజయుండను వైశ్యుండు దేవతాసపర్య
విలోకించుటయుఁ గులశేఖర పాండ్యుం డీశ్వర
ప్రేరితుండై కదంబవనంబు ప్రోలొనర్చి
సశరీర సాయుజ్యం బందుటయు
ననువృత్తాంతంబులం గల
ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ రాధాకృష్ణార్పణమస్తు.

శ్రీరస్తు

హాలాస్యమాహాత్మ్యము.

ద్వితీయాశ్వాసము.

(క) శ్రీరాధాప్రియవల్లభ । సారసనాభా సమస్త,జగదీశ్వ
రవే । గ్వారవలోలుప గోపీ । నారీగణచిత్తచోర,నయసంచారా॥
౧॥ (గీ) అవధరింపుము కుంభసం,భవమహాషిశా । యిట్లను వసిష్ఠ
ముఖసంయ,మీశ్వరులకు । వినుఁడు మీనాక్షినీపాట,వీనియంత్రి। తాఁ
దటాతక యనుపేరు,చాల్చు లీల॥ ౨ ॥ (వ) అక్లుతిరస్కృతశాత్ర
వుండును చాంద్యాన్వయదీపకుండును మహాబాహుండును మహాధన్వి
యు మన్మథసుందరుండు దయాసాంద్రహృదయుండుఁ బురందరసన్ని
భుండు బుధసేవాకుతూహలుండుఁ జతుష్షష్టికళాకల్యుండు సర్వశా
స్త్రవిశారదుండు సమాహితుండుఁ బ్రజారంజనతత్పరుండు శివార్చ
నారతుండు శ్రీమంతుండు శివభక్తపూజకుండు శివధ్యానైక నిరతుం
డుచ్చైశ్శ్రవసన్నిభానేకలక్షతురంగమైరావతసంకాశగజేంద్ర పరిసే
వితుండు మహాసేనాపరివృతుండు విచారదక్షమంత్రిభూసుర సంయు
క్తుండు నగు మలయధ్వజుం డఖండ భూమండలంబు జయించి సార్వ
భౌముండై మనువుం బోలి యవనిం బాలించుచుండ నయ్యెడ ముదన్వి
తులై సర్వజనులు ప్రాచీనమహీపాలుర మఱచి యుండిరి॥ (చ) అ
తనికి రాచకన్నియల, నంతగుణాఢ్యలు పల్వురైరి స । త్పతులుగ
వారిలో మిగులఁ,జక్కని ముద్దియ శూరసేనభూ। పతిసుతభానువం
శభవ, పావని కాంచనమాలికాఖ్యయా । క్షితిపతి కగ్రదేవియయి.

శ్రీలఁ జెలంగుచు నుండెనయ్యెడన్॥ ౩ ॥ (ఉ) ఆమదిరాక్షితోడ న
తఁ, డర్మిలి సత్కృతికర్తయై శివా । సోముల భక్తి గల్గి గురు,మూ
ర్తిని మల్వక సోమసుందరుం, । గామితదాయకు న్విభుఁ ద్రి,కాలము
లందు భజించి వెన్క నా । భూమివిభుండు సేయుఁ గ్రమ,ముం ద
గ నిత్యము రాచచెయ్దుపుల్॥ ౪ ॥ (మ) సదయస్వాంతుఁడు పుత్ర
హీనుఁడగు నా,త్మాభర్త కీచొప్పునన్ । బదివేలేఁడులు చెల్లెనంత
నతఁడున్, శంభువ్రతంబు ల్గడున్ । దుదలే నట్లు సుతార్థులై స
లిపెఁ దో,డ్తోడ న్మహాదేవునిన్ । హృదయాబ్జంబున నిల్పుచు న్నియ
తి నెం,తే సజ్జనోపేతుఁడై ॥ ౫ ॥ (వ) అట్లు మలయధ్వజాధిపుం
డు కృష్ణచతుర్దశి నష్టమిని సోమవాసరమ్మున నుపవాసమ్ముండి స
ద్బ్రాహ్మణులకు హిరణ్యాదు లొసంగుచు శివార్చన విధ్యుక్తంబుగ
నొనర్చి యీశ్వరునిం దద్భక్తుల ధనాదుల సంతుష్టిపఱిచి పారణ
నొనర్చి క్రమ్మఱ శివప్రియంకరములైన నిఖిలకర్మవుల హాలాస్యే
శ్వరసన్నిధి నొనర్చి నవనవత్యశ్వమేధంబులు సల్పి యింద్రపార్థి
తుండై శతతమాధ్వరంబు మాని బహుదక్షిణాయుతంబుగఁ బుత్రకా
మేష్టియాగంబు గావించె న త్తఱి మలయధ్వజకృతపూర్ణాహుతిప్రి
వర్ధితయు నంగీకృతయజమానహుతహవిర్భాగయై శివాజ్ఞ నెయిం
దత్తత్ఫలంబుల నిచ్చు నదియునగు పరమేశ్వరపావకాభిధానమూర్తి
వలన మీనాక్షి నిజాంశంబున శ్యామలవర్ణయుఁ గోమలాకారయుఁ
బూర్ణచంద్రాస్యయు నర్ధేందులలాటయు భీతహరిణేక్షణయుఁ
దిలపుష్పతుల్యనాసికయుఁ గుందరదనయు నమృతాధరియు శంఖగ్రీవ
యుఁ గీరవాణియుఁ గీచకసంకాశ భుజద్వయయుఁ గించిదంకురితకు
చద్వయయు సింహమధ్యయుఁ గుంభికుంభ నితంబినియు రంభోరు
యుగయు సరోజనిభ చరణయు దివ్యగంధ మాల్యాంబర ధరయు

లోక మోహినియునగు బాలయై జనియించి మలయధ్వజ సమీపగత
యై యతి విస్మితం గాంచన మాలం గౌఁగిలించు కొని తదంకం బా
రోహించె॥ (క) స్తనములు మూఁడిట్ల వికృతిగఁ । గనుపట్టెడు క
న్యఁ గాంచి, కడువనట మునిం । గిన మలయధ్వజభూపతి । కను ని
ట్టులు సుందరేశుఁ, డంబరవాణిక॥ ౬ ॥ (క) శోకింపకుమీ నీకును।
లోకములకు నధికశుభము,లుం గూర్చుట క । స్తోకమనీషం గాళిక,
నీకూఁతురుగా జనించె,నెమ్మి దలిర్పన్ ॥ ౭ ॥ (క) ఈముదిత త
టాతక యను । నామంబునఁ బొడమె ధవుని, నయనేక్షిత కాఁ ।
గా మూడవ చన్నడఁగును । నీమది సంశయము మాను, నిశ్చితమతి
వై॥ ౮ ॥ (గీ) జాతకర్మాదు లొనరింపు, సత్వరముగ । నని చ
దలనుండి పొడమిన, యభవు పలుకు । విని యుమేశ్వర కారుణ్య,మ
ని తలంచి । యవనిపాలుండు ప్రాజ్ఞుల, నపుడు పిలిచి॥ ౯ ॥ (సీ)
వివిధదానములచే, వేడ్క మీరఁగ జాతకర్మంబు దీర్చి సా, కల్యముగ
ను । గన్నియకుఁ దటాత,క యని నామంబిడె కాంచన మాలయు,
నా కాంతతోడ । నాయదృష్టంబు క, న్యామూర్తియై మదీయాన్వయ
త్రయము భ,వాబ్ధినుండి । యుద్ధరించుటకు లో, కోపకారార్థంబు దు
ష్టుల శిక్షింపఁ, దొడఁగి పుట్టె॥ (గీ) నని వచింపుచు మలయధ్వ, జా
ఖ్య నృపుఁడు । సాదరంబుగ నాకూఁతు, నఖిలభూష । ణాంచిత
ను జేసి కాంచిమో, దాంబురాశి । మగ్నుఁ డగుచుండెఁ గాంచన,
మాలతోడ ॥ ౧౦ ॥ (వ) అట్లు పరమేశ్వరాజ్ఞం జేసి యాదిశక్తి
పాండ్యభూపాలు మందిరంబున నిజాంశంబున జనించి శుక్లపక్షేందు
కళవోలెం బెరుఁగుచుండె ననుటయు నమ్మునులగస్త్యునిం జూచి ము
న్ను దాక్షాయణి శివదూషకుండైన పితం బాసి హిమవంతునకు సుతయై
యుద్భవించె నియ్యెడ నేది కారణంబుఁగా మలయధ్వజునకు నందిని య

య్యానె జెలంగింపు మనుడు ఘటసంభవుం డిట్లనియెం దొల్లి విశ్వావసుం
డను గంధర్వ రాజునకుం గానవిద్యా నిపుణయగు విద్యావతి యనెడు
పుత్రికల్గె॥ (ఉ) బాల్యమునందు నామె మదిం, బార్వతి భక్తియు ని
స్పృహత్వముల్ । లౌల్యము లేకపొంది మృదులంబగు గంధముమా
ని దేహధా । వళ్యము మీఱ భస్మమును , వాంఛ నలంది యమూల్య
రత్నబా । హుళ్యవిచిత్రభూషణము,లోలి ననాదరతం దృజింపుచున్॥
౧౧ ॥ (క) రుద్రాక్షకల్పితములగు । భద్రవిభూషలను దాల్చి, ప్ర
మదంబున ని । ర్నిద్రమనోంబుజ మందున్ । రుద్రాణి న్నిల్పి పూజ,
యూడికఁజేసెన్॥ ౧౨ ॥ (వ) వెండియు నామె మూలవిద్య జపింపు
చు నిరంతరంబు గొండాడుచు దేవీపరాయణయై జ్ఞానివరుండగు జ
నకుం గనుంగొని తండ్రీ నీవార్యుల కార్యుండవు వసుంధరలో మహాదే
వీక్షేత్రం... పెక్కులు గల వందు ముఖ్యతమం బెయ్యది తథ్యంబుగ
నుగ్గడిం... టయు విశ్వావసుండు పుత్రీ శతానందుని వలన నావిని
నది తెల్పె... ము మున్ను క్షేత్రమాహాత్మ్యంబు నిశ్చయించు తలి వి
రించి మేరుమందర కైలాసకాశీశ్రీశైలాదు లొకకడ హాలాస్యం బొక
కడఁ దులయం దిడితూఁచఁగా నఖిలపుణ్య క్షేత్రముల యందు హాలా
స్యం బధికతర మ్మయ్యె నాకారణంబున నయ్యది సిద్ధికరం బయ్యె నం
దునివసించువారికి స్వర్గద్వారంబు సతతంబు వివృతంబై యుండు మీ
నాక్షీపూజార్థంబు రంభాద్యప్సరస లెల్లఁ బురందరు నానతిం గొని ని
చ్చలు నందుఁ దద్దయు నాడుచుం బాడుచు నుందురు తత్తీర్థతీరప్రాసా
దమందుఁ బరశక్తియుఁ బరిపూర్ణయుఁ బరతరయు ననాద్యంతయు జ
గన్మాతయు సచ్చిదానందరూపిణియు స్మృతమాత్రపాపఘ్నియు స
ర్వైశ్వర్యప్రదాయినియు హాలాస్యేశ్వర కరుణామూర్తియు మనోన్మ
నియు మీనాక్షియు నగు నమ్మహాదేవి భక్తాభీష్ట సిద్ధి పొంచె నివసించి

యందు లోకత్రయమ్మున దేవీపీఠమ్ము లనేకమ్ము లున్న వందు నఱు
వదినాలు గుత్తమంబు లందుఁ గదంబవన పీఠంబు ముఖ్యతమంబయ్యెన
చ్చట వసుపూర్ణుండు స్వచ్ఛవిద్యుండు యతీంద్రుండు విద్యాధరుండు పం
చస్వరుండను మత్పితయుఁ గ్రమంబున ముక్తిం జెంది రనుడు విశ్వావసు
వాక్యం బాకర్ణించి విద్యావతి యిట్లనియె ॥ (ఉ) నే నట కేగి యాగి
రిజ, నెమ్మదిఁ దాలిచి మూడు వేళల। న్మానని భక్తి నిత్యముస, మర్చయొ
నర్చుచు నుండి సిద్ధిన । స్యూనముగాను గాంతునని, యున్నత చర్య
ని భక్తియుక్తని । త్యానఘుఁ దండ్రి వేఁడి వెస, నానతి నొందిసము
త్సుకాత్మతన్॥ ౧౩ ॥ (శా) మీనాక్షీశుభదర్శనంబునను నే, మేల్గం
టి నోహూ యటం । చా నారీమణి నెమ్మది న్వగచు చ, జ్ఞాప్తుండు
కౌబేరది । గ్యానోద్యుక్తుఁడు గామనోజవమునన్, హాలాస్యమున్
శంభుసం । స్థానాధీశముఁ జేరెఁ బుణ్యకరమౌ, సం! గింతి కాలంబు
నన్ ॥ ౧౪ ॥ (క) అరయఁగఁ బురుషులకును ద   రమగు
నియమంబుఁ బూని, కామిని సాంవ । త్సరమను   ముం । బ
రిపూర్తిం జేయఁ దొడఁగెఁ, బటుతరభక్తిన్ ॥ ౧౫ ॥ (క) కన
కాంబుజాకరంబున । మునిఁగి వినాయకునిఁ దొలుతఁ, బూజించియు
మా । మనసిజరిపునకు మ్రొక్కుచుఁ । దనతపము ఫలించు పొం
టెఁ, దగఁబ్రార్థించున్॥ ౧౬ ॥ (వ) మఱియు నాక్రొత్తడి దేవీ
సన్నిధిం జేరి మకరందప్లుత ఫుల్లకల్హారధారిణియు ద్విభుజనేత్రయు
రక్తవస్త్రదివ్యగంధమాలికాధారిణియు నగు దేవిని ధ్యానించి యం
తర్యాగవిధంబున నర్చించి తీర్థోదకపూరితంబులైన యష్టోత్తరశ
తఘటంబులచే నభిషేకించి దివ్యగంధ మాల్యాంబర భూషణాదులఁ
బూజించి యనుదినం బష్టోత్తరసహస్రనీలోత్పలమాలిక మీనాక్షీదే
వి కర్పించుచుండె॥ (సీ) ఏకభుక్తంబున, నేకమాసంబును నక్తాశ

నమున నారాతి యొకఁడు । సరవి నయాచితాశనమున, నొకమాస మన్యంబు శాకఫలాశనమునఁ । దిలపిష్టమున నొక్క, నెలయుఁ జాంద్రాయణమున నొక్కమాసంబు, మొనసి పంచ । గవ్యంబున నొకండు, కాండపానంబున నొక్కమాసమును బయోవ్రతమున॥ (గీ) నొక్కటిఁ గుశాగ్రజలమున, నొండు వాయు । వున నొకండు నిరాహారమున నొకండు । క్రమముగా నియమంబునఁ, గడపెఁ బదియు। రెండు మాసమ్ములును మునివృషభులార ॥ ౧౭ ॥ (క) పదుమూడవ నెల తొలి దిన । ముదయమునం దీర్థమందు, నుత్సుకత మెదం । బొదలఁగ మునింగి కాళీ । పదసన్నిధి కరుగుదెంచు, పట్టున సుమయున్ ॥ ౧౮ ॥ (ఉ) బాలత్రివర్షరూపిణివి, భాసురసుస్మిత కోమలాంగియు । నీలశరీర యుల్లసిత, నిర్మలరక్తకువాలపాణిభూ । షాళివిచిత్రభూషితయు, షాభవిలోచనపీతవస్త్రయై । యాలయమందు నుండి గిరిజాత్మజ లేనగ వొప్పుమోముతోన్॥ ౧౯ ॥ (క) వరమడుగు మడుగుమా భా ।౹ మరో యని వచియించి రంగమంటపమునకున్ । సురుచిరగతి నేతెంచిన । వెరగుపడుచుఁ గాంచి యువల విద్యావతియున్॥ ౨౦ ॥ (వ) తద్దయు భక్తి మెయి సాష్టాంగదండప్రణామం బాచరించి యిట్లని వినుతించె ॥ (సీ) ఏదేవి కాదుణ్యా, మిసుమంతదనికిన భోగమోక్షంబులు, పొందు వేగ । నేదేవితోఁగూడి, యీశుండు పంచకృత్యంబు లుజ్వలుఁడయి, తాను జేయు । నేదేవి కళయింత, యిందిరావాణుల కుద్భవస్థలమయి, యొప్పుచుండు । నేదేవి పదమున, నెల్ల లోకంబులు జనియించి వర్ధిల్లి, పొసఁగు షడెడు॥ (వ) నట్టిదేవికి మీనాక్షి, కఖిలమంగ । ళాత్మికకు నమస్కారమం, చాపడఁతుక । మగుడ మగుడను గేల్మోడ్చి, పొగడి దేవి । యాజ్ఞ మెయినిట్లు వేఁడె సహారయగుచు॥ ౨౧ ॥ (మత్తకోకిల) తల్లినీప

తకంజయుగ్మము, ధ్యాన మందున నామనం । బెల్లప్రొద్దుచు నిశ్చలం
బయి, యిమ్ముగావసియించుచే । ఫుల్లపద్మసమానలోచన, ముఖ్య
మైన వరంబు నా । కెల్లరొఁతి వరంబులన్ ఫల,మేమి యున్నది పా
ర్వతీ ॥ ౨౨ ॥ (క) అనివేఁడిన నాకన్నియ । కనిచెం గన్నియగ
నున్న, యాయీశ్వరి నీ । మనము మదీయధ్యాన । మ్మున దిటము
గనుండు నిత్య,ము న్నిక్కముగన్॥ ౨౩ ॥ (క) మగుడం గొండొక
దుర్లభ । మగువరమీ వడుగు మన్న,నగజావాక్యం । బగణితగుణవి
నియిష్ట । మ్మొగి విద్యావతి వచించె, నురు మోదమునన్॥ ౨౪ ॥
(క) ఈరూపంబున నాకుఁ గు । మారికగా నీవుపుట్టి, మఱి యును
దినమున్ । దోరపు ముదముం గూర్పుము । గౌరీ యాలింగ నాది,
కమ్ముల నాకున్ ॥ ౨౫ ॥ (క) పిమ్మట మోక్షము నిమ్మా । య
మ్మాయన శంభురాణి, యపుడుత్తరజ । న్మమ్మునఁ జంద్రాన్వయర।
త్నమ్మగుమలయ ధ్వజాఖ్య, ధరణీశుఁ దగన్ ॥ ౨౬ ॥ (క)
పెండిలియయి, చిరకాల మ। ఖండసుఖముభర్తతోడఁ, గాంచియుఁ
బిదపన్ । మెండైన సుతుల కోర్కెన్ । మండలపతి సేయునట్టి, మ
ఖవరమందున్ ॥ ౨౭ ॥ (సీ) అనలమందు జనించు,నాత్మజఁ ద్రిక
చసంయుతును నన్ గైకొని, యురుముదమున । మలయ ధ్వజునిఁ గూ
డి,మత్కృపాశ్రయమునఁ గైవల్యమును బొందఁ,గలవుమఱియు । సి
వుచేసిన యట్టి,నిరుపమానసుపుత్రపౌత్రప్రవర్ధన,స్తోత్ర మెవరు । జ
పియించెదరు వారి, కపరిమితంబుగ నెల్ల భాగ్యంబుల, నేనుగూర్తు ॥
(గీ) నని యుమాదేవి యాయమ, నాదరించి । గర్భ నిలయంబుఁ
జొచ్చి తాఁ,గన్యమంగ । గౌరి కాంచనమాల కి,క్కారణమునఁ ।
దనయయై జనియించెను, దపసులార ॥ ౨౮ ॥ (వ) అమ్మెయి న
క్కన్నియం బుత్రిగా వగచి నిజవంశోద్ధృతి పొంటె ధనుర్వేదంబు

లోనుగా నెల్ల విద్యలం గఱపి ధన్యుండ నైతి నని భావించుచు మలయ ధ్వజుండు భార్యతో సుఖంబుండి పెద్దకాలంబు రాజ్యంబేలి యవసానంబున నమాత్యసహితుండై, సుతను విధ్యుక్తంబుగ నభిషేకించి యామెకు రాజ్యంబొసంగి దేహంబు పరిత్యజించి దేవత్వ మొందె॥(మ) పిదపం బుత్రులు లేక యుంట సుతయే, పేమిఁ బుత్రుయూక్తంబు గా। నొదవం జేసియు నౌర్ధ్వదైహికముఁ దా,నుద్వేలభాస్వద్యశో । ధ్యుదయంబొప్పఁగ రాజ్యమేలెను సమ,స్తోన్మత్తదుష్టారివా । రిదఝుఁఝూనిలమై తటాతక లస,ఛ్ఛ్రీయుక్తయై నీతిమైన్॥ ౨౯ ॥ (క) ఈనాలవశివలీలను । దానొకపరి విన్నవేగఁ, దనరుచు సిరులన్ । సూనుల నాయుష్మంతుల । మానుగ ముక్తియును బుద్ధి,మంతుండొందున్॥౩౦॥

—(*) ఐదవ లీల, (*)—

(సీ) కమలజాదులకును, గనరాని సోమ సుందరుఁడు లింగమునుండి, తానువెడలి । తనయంశ మునను సుం,దరుఁడయి శంభుండు పేర్మిఁదటాతకం, బెండ్లియాడి । మధుర సుందరపాండ్య,మహీపతియై నట్టిలీలను వచియింతు , లాల సమున । సింహాసనమున నా,సీనయై సౌందర్యరమచేత విలసిల్లు, రాజ్యలక్ష్మి ॥ (గీ) మాడ్కి నవరత్నచిత్రిత,మకుటమునను । జామరంబులఁ బాండుర,చ్ఛత్రమునను । వెలయుచుండెను నిండిన, కొలువునందు । గన్యకతటాతకాఖ్య య,క్కాలమందు ॥ ౩౧ ॥ (చ) సతతముఁ గార్యదక్షులగు, సత్సచివాదులతోడ శిష్టసం । తతిని భరించి దుష్టుల మ,దంబడఁగించుచు నీతియుక్తన । మ్మతిమహి నేలుకన్నె యుస,మానవు జవ్వన మందిచింతపైఁ । గతిపయువత్సరంబులకుఁ, గాంచనమాలను గాంచి యిట్లనున్॥ ౩౨ ॥ (ఉ) ఎప్పుడుభర్త గల్గుమఱి, నెప్డువికారకుచం బడంగు నా । కెప్పుడుకోర్కె దీఱఁగల, దిచ్చోటనే వసియించి యుంటచే । నెప్పటి కే

నితీఱదు మ,దీప్సితమేసిఁ కదిగ్జయచ్ఛలం । బొప్పఁగసంచరించుటయు, యుత్తమకృత్యము తల్లిరూఢిగన్॥ ౩౩ ॥ (గీ) అని తటాతకరథ గజ,హయసువీరభటపతాకినితోఁ గూడి, పట్టుజవంబు । గలుగు వెళివాజులనునాల్గు, గట్టిమీను । సిడమున వెలుంగు తేరు న,ప్పడఁతి యెక్కె॥ ౩౪ ॥ (క) మేరువును జుట్టి క్రమ్మరు । సూరుఁడుత మమడఁ చుమాడ్కి,సుదతి జయించెన్ । ఘోరవనాద్రులచేఁ జొరఁ । గారానిపురంబులెల్లఁ, గడుమ గఁటి మిచేన్॥ ౩౫ ॥ (సీ) ఆయాయి దేశాధి,నాయకు లొసఁగిన నవరత్న నిచయంబు, వివిధతురగ । వారణంబులఁ జిత్ర,వాసస్సులను గంధవస్తువ్రలను రస, వంతములగు । దివ్యవస్తువులను, భవ్యసర్వో పాయనములఁ దటాతక, ప్రమదమునను । గయికొని ధనధాన్య, కాంచ వాంచితనిజ రాజ్యమ్మునకుఁ జుట్టు, రమ్యమైన॥ (గీ) సాలముగఁ జక్రవాళాద్రి,సల్పి లోక । పాలుర జయింపఁ బూని యుం,బరతలంబు । నఱుముకొనుచుఁ బంచాక్షరి, నెఱిఁ బఠించి । తనదు మూకను వీక్షించి,దాని కపుడు ॥ ౩౬ ॥ (గీ) అవ్యయపరాక్రమంబును, దివ్యదృష్టి । ఖేచరత్వమ్ము నొడఁ గూర్చి, కెరలి తొలుత । విబుధనాథునివీటిని, వేగముట్టి । డించి తెఱగంటులను దద్ద,డేలుపఱిచె ॥ ౩౭ ॥ (చ) భయమున నింద్రుఁ డాయుధముఁ, బత్రమునుం ద్యజియించి ప్రొక్కి తా । రయమునఁ గామ ధేనువును, రాజితకల్పనగంబు దేవర । త్నయుతను మాలనిచ్చిన ము,దంబునఁ జేకొని యోర్చెఁ బావకుం । గయికొనె నాతఁడిచ్చు తుర,గంబులహస్తులఁ గాంచనాదులన్॥ ౩౮ ॥ (ఉ) అంతఁ గృతాంతపట్టణము, నాయత తేజమునన్ జయించి య । త్యంతవినీలపట్టవిక్ర, తాంశుకశోభిత రత్నజాలకం । బంతకుఁడీయఁ గైకొని ర,యంబున నైర్ఋతినప్పతిన్న భ । స్వంతుని గుహ్యకేశ్వరుని, జన్యమునం గెలిచెం

క్రమంబునన్ ॥ ౩౯ ॥ (క) ఆలోకపాలు రందఱు । నాలోకేశ్వ
రికిభీతి, నర్పించిన యా । యాలోకనీయ వస్తువు । లాలో కించెను
గృహపాక,టాత్మముచేతన్ ॥ ౪౦ ॥ (సీ) కైలాసమధ్యశృం, గస్థము
శంకరాధిష్ఠిత తేజోవ, తీపురేమును । గాంచి తటాతక, గజరథాశ్వ
పదాతికాళితో వెలికోట, నటిని యచాట । సంరక్షకుల నోర్చి, స
కలసాలంబుల లోఁగొని గణముల, బొచ్చు వఱిచి । యభవ తుల్యాప
రాక్ర,మాంచితుఁడయి తొలి కోటమోసల నుండి, కోపుమీఱు ॥ (గీ)
నందికేశుఁ దటాతక,నారసములఁ । బఱపి యోడించి యమ్మొయిఁ,
బయన మగుడు । నతిదయాళువు నీపవ, నాలయుండు । తనదు నం
శంబు మెయి లింగ, తలము వెడళ్ళి ॥ ౪౧ ॥ (సీ) తప్తకాంచనతు
ల్య,తనుయష్టిరమ్యుండు రవికోటి తేజోవి, రాజితుండు । సౌందర్యసా
గర,సంభూతసంపూర్ణ చంద్రబింబసమాన,సస్మితాస్యుఁ । డాజాను
బాహుఁ డ,త్యాయతోరస్కుండు మకుటాదిభూషణ,మండితుండు ।
షోడశాబ్దాకార,సుందరుం డవిరత గంధమాల్యాంబర,బంధురుండు ॥
(గీ) గానయి వృషధ్వజాంకంబు,గల విమాన । మెక్కి నీపవనేశ్వ
రుఁ, డెవ్వరికిని । గానరాక తటాతకా,కన్యఁ బెండ్లి । యాడు త
లఁపున నద్దేవి, ననుగమించె ॥ ౪౨ ॥ (వ) అమ్మొయి నెందెందక్క
న్నియజయార్థంబు బరిగెడి నందందు హాలాస్యనాథుం డరుగుచుండె
నంత గణనాయకుం డగు నందీశ్వరుండు శంకరసన్నిధిం జేరి తనద
గుపరాభవంబు విన్నవింపం దొడంగుడు నదృశ్యతఁ బాసి మహాదే
వుం డతనికిఁ బ్రసన్నుం డయ్యె నందీశ్వరునితోడఁ గైలాసతట వాసు
లగు గణనాయకులు రక్షింపు రక్షింపుమని యాచించు శంభుపాదం
బులం బడి కృపానిధీ త్రికుచంబుల కన్నె యొకతుంక సాయుధయై
మమ్ములఁ గారించుచున్నది మీపాదమ్ము నచ్చిన వారము తోడ్తోఁబ్రో

వృమా యని ప్రార్థింప వారికి సుందరేశుం డిట్లనియె॥ (క) మీరు
ఊక యుండుఁ డేనా । ధీరను గన్నియను గెల్తు, దిటముగ ననుచున్।
వారలకభయం బొసఁగి సు । ధారోచిమ్మఁ గుటుఁ డవలఁ,దత్పరమతి
నై॥ ౪౩ ॥ (ఉ) పోయి తటాతకం గనుచు,భూరిముదంబునఁ జా
పధారినై । యాయుత తేజుఁ డుండె నవు,డాతనిఁ జూడఁగ నామె
కున్ మహో । మాయముగా నడంగె నదు,మంగళమూడవ చన్ను వింజ
మా । తోయధియం దడంగు క్రియఁ, దోడి జనంబుల కెల్లఁ జిత్రమై ॥
౪౪ ॥ (సీ) వెనువెంటఁ జనుదెంచు, తనమంత్రి సుమతినాఁ జనువాఁ
డు చెవిఁజేరి, సరసభణితిఁ । దల్లియీతఁడె నీకు, ధవుఁడుగాఁ గలఁ
డన విని తటాతక కడు, విస్మితయయి । యత్యంతసుందరా,యతవి
లోచను మృగాంకాస్యుని సుందరేశాభిధాను । సురుచిరబాహుని,
షోడశాబ్దవయస్కు-సోమావతంసుని,శోభనాంగుఁ ॥ (గీ) గాంచిలో
భితమై తన,కరములందు । నున్నశరచాపములఁ గ్రింద, నుంచి యధిక।
లజ్జచే నతవదననై, లలననిలువఁ । గనికదంబవనేశుఁడి,ట్లనియె నవు
డు॥ ౪౫ ॥ (క) అనవద్యాశేషాంగీ । నినుఁ బెండిలియాడు నిచ్చ, నె
లకొనియెను నే । మనుకొని వచ్చితిఁ దద్విధి । కొనరుపు మీవాను కూ
ల్య,మోశఫరాక్షీ ॥ ౪౬ ॥ (క) అన విని మలయధ్వజరా । ట్తనయ
యు యుక్తంబుగాఁగఁ, దానిట్లనియెన్ । మునివంద్యపాండ్యదేశం।బు
న మధురాహ్వయ పురంబు, పొల్చును ఘనమై ॥ ౪౭ ॥ (గీ) అచట
నాతల్లి మలయధ్వ,జాంబుజాక్షి । దుష్కరతపోధనాన్విత, దురితదూ
ర।యున్నయది తదనుజ్ఞఁ గై,కొన్నపిదపఁ । బడయఁదగు నన్ను నీకు
నో,పరమపురుష॥౪౮॥ (వ) అని యిట్లకన్నియ వేఁడుటయు సుందరే
శ్వరుండు మలయధ్వజు పుత్రికిట్లను నేఁటికెనిమిదవనాఁట సోమవారంబు
న భవన్మాత యనుజ్ఞవడసి నిన్నుఁ బెండ్లి యాడెద మధురకుం జనుమని

పంచిశంకరుం డంతర్హితుం డయ్యె॥ (మ) వికృతోరోజ మడంగుటన్
మగఁడు గా, విశ్వేశ్వరుం డాట మ । త్సుకృతంబంచుఁ దలంచి కన్య వ
డినా, త్సుక్యంబు మీఱంగ స్వ । ర్ణకృతాగార విచిత్ర మైనమధురా,
రాజత్పురిం జేరి యా । త్మకృతోదంచిత కార్య మజ్జననికిం,దాఁ దెల్పెఁ
దోడ్తో డుతన్ ॥ ౪౯ ॥ (సీ) సంతుష్టి నొందు కాం,చనమాలతోఁ
గూడి సచివో త్తములఁ బిల్చి, సకల రాజ । వరులకు లేఖ్యము,ల్వ్రా
యించి యమ్మెయిఁ బానీయశాలలఁ, బరఁగఁ దీర్చి । వానినెల్లఁ గువా
ల,వనజాతముల నారికేళరంభాదివృ, క్షాళిచేత । నురు వితానముల
చే,నోలి నలంకృతి సేయించె క్షణమునఁ జిత్రముగను॥ (గీ) శతమ
ఖునను జ్ఞఁ గల్పభూ,జాతసమితి । నద్భుతానర్ఘ మణిభూష, ణాంబ
రాది । కముల నొడఁగూర్చె నట్లన, కామధేను । వొసఁగె దధిఘృ
తమధుముఖ,రసములెల్ల॥౫౦॥ (గీ) ఇట్లు సంభారములనెల్ల, నెలమిఁగూ
ర్చి । కాంతు రాకకు సుముహూ ర్త,కాలమునకు । నెదురుచూచుచు
మలయధ్వ,జేశు తనయ । మధురలో నొక్క దివ్యహ,ర్మ్యమున నుం
డె॥౫౧ ॥ (వ) ఇట్లు ప్రతిద్వారంబు తోరణంబులచేఁ బూర్ణకలశంబుల
చే మహైశ్వర్యసంయు క్తమంటపమ్ములచేఁ జిత్రధ్వజమ్ములచే ముక్తా
ధామవితానమ్ములచేఁ గలయం గై సేయం బడి మంగళాలయంబునా
నొప్పు మాడువునం దక్కన్య సుఖంబుండు నంత॥ (మ) సుముహూ ర్తం
బటు రాఁగ నీపవనిలో, శోభిల్లు నీశుండు ది । వ్యమహాభూషణ భూ
షితంబయిన క,ల్యాణాహ వేషంబు దా । నమరం దాలిచి రాజతా
చలనిభం, బౌనంది పై నెక్కి లో । కము లెల్లం గొనియాడ నిజామరవధూ,
గానంబులు న్మీఱఁగాన్॥ ౫౨ ॥ (సీ) మణివికారములైన, మకుట
దండంబుల నొప్పెడు వెల్లని, గొప్ప గొడుగు । కుండోదరుఁడు ప
ట్టుకొని రాఁగ ముందర వేయిమొగంబుల, వింత గాను । వేయిశం

ఖంబులు, వివిధవాద్యములును గుణముగా నూఁదంగ, గణపతీంద్రుఁ డ
యినట్టి కుంభోదరాఖ్యుఁడు శూలంబు చేఁబూని తనవెన్కఁ జేరి న
డువ॥ (గీ) శంకుకర్ణాదిగణపులి ర్వంకలందు । స్థూల కర్ణాది
భక్తుల తోడఁ గూడి । కొలువ వెలలేని వేడుకల్ కొల్లగాఁగ । లీ
ల వెంచేసె మధురకు శూలపాణి॥ ౫౩ ॥ (క) నలువయు వాణియు
తుఁడై । సలలితమగు హంస నెక్కి సంయమివరమండలములతో
నేతెంచెను । వలిమల యల్లునికి నగు వివాహంబునకున్॥౫౪॥ (క)
హరుఁ డంపిన శుభలేఖలు । హరి చూచి ప్రమోదమంది యతివే
గమునన్ । గరుడారూఢుం డగుచు ను । సిరితో విచ్చేసె నపుడు
శివుసన్నిధికిన్॥౫౫॥ (క) అచ్చరలు దిక్పతులును వి । యచ్చరులు
నులోనుగాఁగ ననుగతి సేయన్ । వచ్చెను మధురాపురమున । క
చ్చెరువుగ దేవభర్త యంగనతోడన్ ॥ ౫౬ ॥ (క) మేరుముఖగిరు
లు నేడగు । వారినిధులు ద్వీపములును, వరనదులును సొం । పా
రునదములుఁ జరాచర । వారములును వేగరూపవంతము లగుచున్॥
౫౭॥ (క) కానుకలు గొనుచు భక్తిన । సూనకుతూహలము మీఱ
నాగి నేతెంచెన్ । మాని వరులార యపుడీ । శానుని కల్యాణ మహ
ము సందర్శింపన్॥౫౮॥(శా) ఆవేళ న్నవరత్నపూరితములై, యందం
బులై చూడ శో । భావాసంబులు నైన కాంచనలసత్పాత్రంబులం గొం
చు రా । జీవాత్ములు మిగూడి శోభనములం జిత్రంబు గాఁ బాడుచున్ । బ్రావీ
ణ్యంబున వచ్చిరచ్చటికి గీర్వాణుల్ దమ న్మెచ్చఁగన్॥ ౫౯॥ (క) హరుని
వివాహంబునకై । యరుదెంచిన దేవమునిచయంబుల చేతన్ । బరి పూ
రితమై యొప్పెను । ధర మధురాపురము చూడఁదగి చిత్రముగన్ ॥ ౬౦॥
(వ) అట్టియెడ రాణియగు తటాతకాదేవి శాసనంబున మధురం జేరియు
న్న యశేష రాజన్యులు నిజమంత్రులం గూడి॥ (సీ) సాంబున కెదురేగి,

సాష్టాంగముగ మ్రొక్కి సకల దేవాళిని, సత్కరించి । శంభుని దేవతా
సహితునిఁ దోడ్కొని పురము ప్రదక్షిణ, పూర్వకముగఁ । జేరినయంత నా
శివుని పైసుమవృష్టి గురిసిరి దేవత, లుత్కర్మి మీఱ । గిబ్బ తేజీ డిగ్గి, గిరిశుం
డునరుదీశు కై దండగొని లీలఁ, గక్ష్య లెల్లఁ॥ (గీ) గడచి నవరత్నకాం
చనకలిత మగుచుఁ । జిత్రవర్ణాంశుకంబులఁ, జెలఁగునట్టి । వేదికో
పరితలమున, విశ్వనాథుఁ । డపుడు గూర్చుండె సంతోష, మతిశయి
ల్ల ॥ ౭౧ ॥ (వ) తత్సమయంబునం దత్తటాతకా దేవి తల్లియగు
కాంచనమాల పరమానందంబున నమ్మహాదేవు దర్శించి తపోనిష్ఠుల
కుంగనఁ గానివియుఁ గటకనూపురాలంకృతంబులునగు తత్పదకంజం
బులు పన్నీటం గడిగి సుగంధం బలంది నవరత్నమ్ములచేఁ గనకకుసు
మంబులచేఁ బూజించి నివ్వాళులెత్తి కుంకుమోదక మిళితంబులగు న
మూల్యమౌక్తికంబుల దేవదేవుని పదంబుల సమర్పించి ప్రణమిల్లి స్వా
మీమీరు నాకూఁతుం జేపట్టి పాండ్యదేశాధీశ్వరుల యఖండభూమండ
లంబు రక్షింపుఁడని సోమసుందరునిఁ బ్రార్థింప నద్దయాళువు చిఱున
గవొలయ న్మెయికొని కెలంకులనున్న కమలాసనకమలాకాంతులు కై
దండయొసంగ నంతఃపురంబు ప్రవేశించి మంటపోత్తమమందు నవరత్న
చిత్రితమహారజతమయసింహాసనంబునం దాసీనుండై యచ్చరలు సలు
పుగొండ్లి విలోకించుచు బృందారకబృందస్తూయమానుండు నారదప్ర
ముఖమునీశ్వరగీయమానుండునై నేత్రోత్సవకరుం డయ్యెనవ్వేడ సర
స్వతీదేవియు మహాలక్ష్మియుఁ దటాతకను స్నానంబు సేయించి యలం
కరించి సోమసుందరుని వామభాగంబునం జేర్చిరి పరమేష్ఠియుఁ బరమే
శ్వరానుజ్ఞచే వైవాహికహోమం బొనర్చె నంతఁ గాంచనమాల క
లశోదకంబున ధారఁబోయ సర్వలోకాదిమంగళంబగు మాంగల్యంబు
నసమంత్రకంబుగ శంభుం డత్తటాతకాగళం బలంకరింపన త్తఱి దేవిపు

ష్టితలతమాడ్కి విలసిల్లెనంత లాజహోమాసప్తపదంబులు క్రమంబు
నసీశ్వరుండొనర్చె నవ్వేలఁ గుంకుమపంకలిప్తమౌక్తికంబులతో దేవము
నిబృందమ్ము లాశీర్వదింప విరాజిల్లి మధురాపురనాయకుండు కళత్రపు
త్రమిత్రాదిసమన్వితులగు కమలనాభ ప్రముఖుల కమూల్య దివ్యాంబర
భూషణంబులును దుర్లభంబులగు వరమ్ములునొసంగి వారలం బనిచి ॥
(సీ) అభవుఁడు లోకభాగ్యంబునఁ బాండ్యేశుఁడయి కువలయమాల,
నవలఁ ద్రోచి । నీపప్రశాంతక, మాపురుషుఁడు దాల్చె విడిచికపర్దం
బు,వివిధరత్న । ఖచితకిరీటంబుఁ, గాంతిమైఁ దాల్చెఁ జర్మాంబరంబు
నువీడి,యమలదివ్య । వస్త్రముఁ గట్టెను, వ్యాళభూషణముల మాని
కాంచనమణి, మయములైన॥ (గీ) భూషల ధరించె వాత్మీయ, భూతి
మాని । గంధమునలందె వృషభాంక,కలితకేత । నాంబరము ద్రో
చిపుచ్చి మీ,నాంచితాంకుఁ । డగుచు విలసిల్లుచుండె హా,లాస్యవిభుఁ
డు॥ ౬౨॥ (సీ) ఎవఁడేనియిటఁ బృథి,వీశుఁడుగా భాగ్యవశమున నగునే
నివాఁడు శంభు । లింగార్చచేతన, భంగసుఖంబును నెఱసెడినని మ
ది,నిశ్చయించి । సోమసుందరుఁడు పాం,డ్యోర్వీశ్వరుం డతిపావనం
బునునబ్జ,భవుని తాన । మగుమధురాపురి, మధ్యభాగంబున జగదుప
కారక,స్వాంతుఁ డగుచుఁ॥ (గీ) బశ్చిమాభిముఖంబుగా,భవ్యమైన ।
యిష్టదేశ్వరలింగంబు, నిలఁ బ్రశస్తి । గాంచి విఖ్యాతముగఁ బ్రతి,
ష్ఠించిపూజ । సేసె సురనరబృంద ము,ల్లాసమొంద॥ ౬౩॥ (వ) అట్లు
తటాతకోద్వాహం బెద్దినంబుననయ్యె నద్దినంబె యభీష్టదేశ్వరంబనులిం
గమ్ము శంభుండు ప్రతిష్ఠించె శ్రీహాలాస్యేశ్వర, సంజ్ఞికంబయిన యాత్మీ
యమూలలింగంబున కెట్లట్లు మహాత్మ్యవాదు లీలింగంబునకుం బ్రాన
ర్పించె॥ (క) దేవాదిస్థాపితలిం । గావళి మహిమంబు పెద్ద, యనఁబ.
డునుమహా । దేవస్థాపితలింగకు । భావమహ మహిమంబు నెన్న,

హరుఁడెతగుఁగదా॥ ౭౪॥ (క) యిచటనభీష్టదలింగ। ప్రచురమహిమ గలదఁటంచుఁ, బరికింపుచునే। యచలాత్ముఁడు సేవించెడి। నచిరంబుగ నొందునాతఁ, డఖిలేష్టంబుల్॥ ౭౫॥ (క) వినువారలు భక్తింజది। వినవారలు ఘోరములను,విడిచి సుగంబుల్। గనువారమ్యోద రిదిశం। భునిమైదవలీలభక్త, భూషణులారా॥ ౭౬॥

—* ఆ ఖ వ ళీ ల. *—

సీ॥ పతిలచేసుంద, రేశుండు సచ్చిత్సుఖాత్ముండు నీపవ,నాలయుండు। ప్రథమభూతంబయి, పరికించువారికి భోగమోక్షంబులఁ,బేడుకు నదియు। నైనట్టి నిజపర,మానంద తాండవం బాదరణమునమహాత్మ తగల। వ్యాఘ్రపాదాదిభ,క్తావళికిం జూపె నాలీలమీకు స,మగ్రముగను॥(గీ) దెలిపెదను వినుఁడవధాన, ధీయుతముగఁ। దాపసేశ్వరులారయం, చీపగిదిని। గలశభవముని వచియింపఁ, గాఁ దొడంగె। సరసవినువారికెల్ల న,చ్చెరువుదోఁప॥ ౭౭॥(క) పరిణయము గాంచవచ్చిన। తరణిసుధాభానువంశ, ధరణీశులుభూ। సురులును దాపసవరులును। సరసాత్ములు నన్యనృపతి,జనమునుమఱియున్ ॥౭౮॥(చ) ఇతరబుభుక్షితుల్మధుర, నింపగుమంటపపఙ్క్తులందు శో। భితమతి నుండనర్హుఁడటు, పెల్లుగనంబరమధ్యగుండు గా। శితిగళునాజ్ఞ నెల్లనృపసింహులు కాలికకృత్యముల్ సమా। ధృతినొనరింపఁగా నరిగి,హేమసరోజినిచెంత కావలన్॥౭౯॥(గీ) మంత్రయుతమైన యాగ్నేయ,మజ్జనంబు। సలిపిదేవాదులను గుశా,క్షతలసతిల। నీరములచేత నెంతయు,నియతి మీఱఁ। దనిపి తీరస్థవిఘ్నునా,థునికి మొ్రొక్కి ॥ ౮౦ ॥ (వ) మఱియు వారు మీనాక్షిదేవికి హాలాస్యస్వామికి భూపాలదేవతకు నెఱంగి తదనుజ్ఞ వడసి భోజనమంటపంబున కేగి రంత॥ (సీ) శంభుభక్తుఁడు పతం,జలి యనువాఁడప్పు డాత్మమిత్రుండగు,వ్యాఘ్రపాదుఁ।